# క్రమబద్ధ చికిత్సలు అవసరం

## వీకే సుబ్బురాజ్

చెన్నై, న్యూస్‌టుడే: మారుతున్న జీవన విధానంతోపాటు వివిధ రకాల వ్యాధులు కూడా విస్తరిస్తున్నాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి వీకే సుబ్బురాజ్ పేర్కొన్నారు. శని వారం పోరూరు శ్రీరామచంద్ర వైద్య విశ్వవిద్యాలయం, కాన్ఫెడరేషన్ ఫర్ హెల్త్‌కేర్ అక్రెడిటేషన్‌లు సంయుక్తంగా 'పేషెంట్ సేఫ్టీ' పేరిట ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఆస్పత్రిలోని వైద్యులు అనుబంధ సిబ్బంది క్రమబద్ధమైన చికిత్సలను అను సరిస్తూ రోగుల సంరక్షణను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. దీనికి గాను ప్రపంచ ఆరోగ్య సంస్థ శస్త్ర చికి త్సల విషయంలో ఓ ప్రత్యేక విధానాన్ని అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. దీన్ని ప్రస్తుతం అనేక దేశాలు అనుసరిస్తున్నా యనితెలిపారు.

### మందుల చీటీలపై దృష్టి

డాక్టర్లు రాసిన మందుల చీటిలో ఉన్న విధంగా సరైన మందులు రోగులకు పంపిణీ అవుతున్నాయా? లేదా అనే అంశంపై తాజాగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. దీనికిగాను కంప్యూటరైజ్డ్ ప్రిస్క్రిప్షన్ విధానాన్ని 40 ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవేశపెట్టామని త్వరలో మరో 200 ఆసుపత్రులకు విస్తరి స్తున్నామని సుబ్బురాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కులపతి వెంకటా చలం వైద్యవిభాగ అధిపతులు కేవీ సోమసుందరం, డాక్టర్ మహేష్ వాక ముడి తదితరులు పాల్గొన్నారు.



సుబ్బురాజును సన్మానిస్తున్న వెంకటాచలం